‘భూ భారతి’పై అవగాహన ఉండాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- బీర్కూర్, నస్రుల్లాబాద్ గ్రామాల్లో అవగాహన సదస్సులు

నస్రుల్లాబాద్‌లోని రైతు వేదిక భవనంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం 2025పై అందరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండల కేంద్రాల్లోని రైతు వేదిక భవనాల్లో భూ భారతిపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంపై ప్రజలు, రైతులకు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్లు ఉన్నాయని, హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్వో, మండల ప్రత్యేకాధికారి దయానంద్, తహసీల్దార్లు ప్రవీణ్ కుమార్, లత, రెవెన్యూ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

‘చలో వరంగల్’ పోస్టర్ల ఆవిష్కరణ

చలో వరంగల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

హస్గుల్ గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగంపేట, ఏప్రిల్ 24 : ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమ వాల్‌పోస్టర్లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రాత్రి ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోస్టర్లు ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, గన్నునాయక్, రాములు, బొల్లు శ్రీకాంత్, గాండ్ల నర్సింహులు, పరంధాములు, ఆకుల సురేందర్, ద్యామని భూపతి పాల్గొన్నారు.

బిచ్కుంద మండలంలో..

బిచ్కుంద, ఏప్రిల్ 24 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చర్ రాజు అన్నారు. మండల కేంద్రంలో పాటు హస్గుల్, పుల్కల్ గ్రామాల్లో రజతోత్సవ సభ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. మండల ఉపాధ్యక్షుడు నాల్చర్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రాజు పటేల్, లక్ష్మణ్, డాక్టర్ రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

కాలనీ వాసులతో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, ఏప్రిల్ 24 : పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తాగునీరు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు సూచించారు.

ఉద్యోగ భర్తీపై న్యాయ విచారణ చేపట్టాలి

కామారెడ్డి, ఏప్రిల్ 24 : మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల అవినీతిపై సరైన విచారణ చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల అవినీతిపై సరైన విచారణ చేయకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాల ఉద్యోగల భర్తీపై న్యాయ విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, బాధిత అభ్యర్థులు రవి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బిచ్కుంద, ఏప్రిల్ 24 : బిచ్కుంద మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకుడు మల్లికార్జున్ అప్ప గురువారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను చేపడుతున్నామని ఆయన తెలిపారు. నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, పత్తి లింగురాం, ఖలీల్, నౌషా నాయక్, సీమ గంగారాం, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై దాడి.. కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 24 : డబ్బుల విషయంలో జరిగిన గొడవలో వ్యక్తిపై దాడిచేసిన విషయంలో కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద తండాకు చెందిన మాలోత్ గురునాథ్ అదే గ్రామానికి చెందిన మలావత్ సోమేశ్వర్‌కు చెందిన పొలంలో కేజ్‌వీల్ పనిచేశాడు. దీనికి సంబంధించిన డబ్బులు గురునాథ్‌కు అందలేదు. ఈ నెల 23న సోమేశ్వర్ తన పొలంలో వరిని కోయించనున్నట్లు తెలుసుకున్న గురునాథ్, తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తేనే కోత పనులు కొనసాగించాలని సూచించాడు. దీంతో ఆగ్రహించిన సోమేశ్వర్ గురువారం గురునాథ్ ఇంటికి వెళ్లి అక్కడ ఉన్న పొగగొట్టంతో దాడిచేశాడు. దాడిలో గురునాథ్ తల, చేతికి తీవ్రగాయాలు అయ్యాయి. గురునాథ్ భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రామాల్లో కొనసాగుతున్న విచారణ

బోనాల్‌లో విచారణ చేపడుతున్న ఎంపీడీవో నరేశ్

లక్ష్మాపూర్‌లో వివరాలు సేకరిస్తున్న ఎంపీడీవో ప్రకాశ్

లింగంపేట/ఎల్లారెడ్డి రూరల్/రాజంపేట్, ఏప్రిల్ 24 : లింగంపేట మండలంలోని ఐలాపూర్, బాణాపూర్, బోనాల్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం విచారణ చేపట్టినట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. ఇందిరమ్మ గృహాల కోసం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి స్థితిగతులపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఎంపీడీవో వెంట ఆయా పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో ప్రకాశ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పరిశీలించారు. మండలంలోని లక్ష్మాపూర్, హాజీపూర్, కొక్కొండ, బ్రాహ్మణ్‌పల్లి, జంగమాయిపల్లి, మాచాపూర్ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు గురువారం వెళ్లి ఇంటి పరిస్థితి, ఆర్థికస్థితి, వారు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులేనా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆయన వెంట ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది ఉన్నారుఉన్నారు. రాజంపేట మండలం శివాయిపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో రఘురాం పరిశీలించారు. అర్హులైన వారిని ఎంపిక చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

నిత్యావసర సరుకుల అందజేత

బాధిత కుటుంబానికి సహాయం అందిస్తున్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 24: మండలంలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగయ్య గుడిసె ఈ నెల 13న పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ గురువారం గ్రామానికి వెళ్లారు. బాధిత కుటుంబానికి దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులను అందజేసి ధైర్యం చెప్పారు. వారికి ఇందిరమ్మ గృహం మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సామేల్, సాయిలు, సంజీవ్‌రెడ్డి, వెంకటరాములు, అరవింద్, కృష్ణ, ప్రవీణ్, యాదయ్య తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కాటేపల్లిలో జొన్నలు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 24 : చిన్న కొడప్‌గల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని కాటేపల్లి గ్రామంలో జొన్నలు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ నాగిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పంటలను విక్రయించాలని సూచించారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని అన్నారు. ఎకరానికి జొన్నలు 8.65 క్వింటాళ్లకుగాను 14 క్వింటాళ్లకు పరిమితికి ప్రభుత్వం పెంచిందన్నారు. జొన్నల ధర రూ.3,371, ధాన్యం ఏ గ్రేడ్ రూ.2,320, బీ గ్రేడ్ రూ.2,300గా ఉందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగాగౌడ్, నాయకులు మల్లప్ప పటేల్, రాంచందర్, మొగులాగౌడ్, డైరెక్టర్లు, ఏఈవోలు రూప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

లింగంపేట(తాడ్వాయి), ఏప్రిల్ 24 : ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఇన్‌చార్జి ఏపీవో కృష్ణాగౌడ్ సూచించారు. తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలో చేపట్టిన పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొలతల ప్రకారం పనులు చేయడంతో కూలి డబ్బులు ఎక్కువగా వస్తాయన్నారు. పనులు ప్రారంభానికి ముందు క్షేత్ర సహాయకులు మార్కింగ్ చేసిన ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. కొలతల ప్రకారం పనులు చేయడంతో రోజూ రూ.307 కూలి డబ్బులు వస్తాయని చెప్పారు. వ్యవసాయ బోరుబావుల వద్ద ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. దీంతో భూగర్భ జలాలు పెంపొందుతాయని స్పష్టం చేశారు. ఆయన వెంట ఉపాధి సిబ్బంది సంతోష్, అనిల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

కామారెడ్డి, ఏప్రిల్ 24 : అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో గురువారం ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవిత చరిత్రను గ్రామాల్లో సమావేశాలు పెట్టి వివరించాలన్నారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అరుణతార, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం రాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

హమాలీలుగా ఐకేపీ మహిళలు

కొనుగోలు కేంద్రంలో హమాలీలుగా పని చేస్తున్న ఐకేపీ మహిళలు

రామారెడ్డి, ఏప్రిల్ 24 : మండలంలోని రెడ్డిపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీవో సురేందర్ గురువారం సందర్శించారు. హమాలీలుగా ఐకేపీ మహిళలు పని చేయడం చూసి వారిని అభినందించారు. మహిళలు హమాలీలుగా పనిచేయడం ఇదే మొదటిసారన్నారు. ఈ కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళా హమాలీలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఆయన వెంట డీపీఎం సుధాకర్, రమేశ్‌బాబు, ఏపీఎం ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ, ఏప్రిల్ 24 : బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూడేండ్లుగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యుల నుంచి గురువారం లయనిస్టిక్ ఇయన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడేండ్లుగా బెస్ట్ అధ్యక్షుడిగా అవార్డు పొందిన డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటరమణ, కోశాధికారిగా గణేశ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో బాన్సువాడ లయన్స్ సభ్యులు హన్మంత్‌రావు, అడ్వకేట్ లక్ష్మారెడ్డి, డాక్టర్ జీవన్‌రెడ్డి, శ్రీధర్, మాజీ ఎంపీపీ ప్రకాశ్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

కామారెడ్డి, ఏప్రిల్ 24 : పట్టణంలోని గడి రోడ్‌లో నివాసం ఉంటున్న చించేలి సాయాగౌడ్ అదృశ్యమైనట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయా గౌడ్ లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ నెల 19న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసుకు అభినందన

కామారెడ్డి, ఏప్రిల్ 23 : పట్టణంలోని జయశంకర్ కాలనీ రైల్వే ట్రాక్‌పై సోమవారం రాత్రి ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను గమనించి కాపాడిన కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ దేవాకుమార్‌ను గురువారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ హన్మంత్‌రావు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్, ఎస్సై విక్రమ్‌కుమార్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

బాన్సువాడ, ఏప్రిల్ 24 : పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి, యువకులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎన్‌కే కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 24 : శ్రీరాం నారాయణ్‌ఖేడియా(ఎస్ఆర్ఎన్‌కే) ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను గురువారం నిర్వహించారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాసరెడ్డితోపాటు ఎంపీ సురేశ్ షెట్కార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగంణంలో కళాశాల స్థల దాత శ్రీరాం నారాయణ్ ఖేడియా కాంస్య విగ్రహాన్ని, సిల్వర్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పోచారం మాట్లాడారు. విద్యార్థు లు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ కమిషనర్ దేవసేన మాట్లాడారు. కళాశాలలో చదివి ఉన్నత రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాలను సభలో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, బాన్సువాడ, బోధన్ సబ్ కలెక్టర్లు కిరణ్మయి, వికాస్ మహతో, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోండి.. సమస్యలు పరిష్కరిస్తాం

లింగంపేట, ఏప్రిల్ 24 : రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిష్కరిస్తామని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. లింగంపేట మండలంలోని లింగంపల్లి, కోర్పోల్‌లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కోర్పోల్‌లో నిర్వహించిన సదస్సులో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. భూ సమస్యలకు సంబంధించి పత్రాలు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై గ్రామాల్లో పర్యటించి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుతోపాటు సరైన పత్రాలు కచ్చితంగా జతపర్చాలని సూచించారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులు గ్రామాల్లో విచారణ చేపట్టి నోటీసులు అందించనున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండలాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసినందున భూ సమస్యల రహిత మండలంగా మారనుందని వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్ సురేశ్, నాయబ్ తహసీల్దార్ రాందాస్, గిర్దావర్ కిరణ్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 24: కామారెడ్డి మండలం సరంపల్లిలో ఆకుల చిన్న బాపురాజు (35) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితి మృతి చెందాడు. దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సరంపల్లి గ్రామానికి చెందిన బాపురాజు ఇంటికి ఈ నెల 23న మెదక్ జిల్లాకు చెందిన ఓ దంపతులు వచ్చారు. కాసర్ల ప్రవీణ్, సంగిశెట్టి కుమార్ తీసుకున్న అప్పుకు జమానత్‌గా ఉన్నావని, బాపురాజును వారి వద్దకు వెళ్దామంటూ తీసుకెళ్లారు. అదేరోజు రాత్రి 12 గంటల తర్వాత బాపురాజును గ్రామానికి చెందిన గొడుగు శ్రీనివాస్, నస్కంటి రాజశేఖర్‌ను ఆయన ఇంటి వదిలిపెట్టి వెళ్లారు. తన భర్త స్పృహలో లేడని గమనించిన భార్య శకుంతల వెంటనే తన మరిది అయిన గోపాల్‌తో కలిసి బాపురాజును ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు ప్రభుత్వ దవాఖానకు తరలించగా..పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. తన భర్త మృతికి మెదక్‌కు చెందిన భార్యాభర్తలతోపాటు కాసర్ల ప్రవీణ్, సంగిశెట్టి కుమార్, శ్రీకాంత్, రఘు, వెంకటి, గొడుగు శ్రీనివాస్, నస్కంటి రాజశేఖర్ కారణమని, వారిపై తనకు అనుమానం ఉందని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

చెరువులో పడి బాలుడి మృతి

కామారెడ్డి, ఏప్రిల్ 24 : ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి చెందిన ఘటన పాల్వంచ మండలంలోని భవానీపేట గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డికి చెం దిన దండబోయిన అశోక్-శ్రావణి దంపతులు భవానీపే టలో ఉన్న ఎల్లమ్మ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భోజనం చేసిన అనంతరం రుత్విక్‌రా జ్(4) ఆడుకుంటూ ఆలయం వెనుక ఉన్న చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు గుంతలో పడి మృతిచెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

రామారెడ్డి, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఉరేసుకొని ఒకరు మృతి చెందారని రామారెడ్డి ఏఎస్సై రవీందర్ కర్తన్ తెలిపారు. ఏఎస్సై తెలిపిన వివరాల ప్రకాం.. మంగళి చిన్న భీమయ్య(49) బుధవారం రాత్రి మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. కాసేపటి తర్వాత గొడవ సద్దుమణగడంతో అందరూ కలిసి భోజనం చేశారు. అనంతరం ఇంటిముందు వాకిట్లో ఉన్న రేకుల షెడ్డులో పడుకున్నాడు. గురువారం తెల్లవారుజామున భార్య చూసే సరికి రేకుల షెడ్డులో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి కామారెడ్డి దవాఖానకు తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రియుడితో కలిసి భర్తను అంతమొందించిన భార్య

రామారెడ్డి, ఏప్రిల్ 24: ప్రియుడి మోజులో పడి ఓ మహిళ తనభర్తను హత్య చేయించిన కేసులో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను అదనపు ఎస్పీ చైతన్యారెడ్డి గురువారం వెల్లడించారు. రామారెడ్డి గ్రామానికి చెందిన గొల్ల తిరుపతి(45), మణెవ్వ భార్యాభర్తలు. తిరుపతి కొంతకాలం క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో మణెవ్వతో అదే గ్రామానికి చెందిన కందూరి లింబయ్య అలియాస్ లింబాద్రితో వివాహేతన సంబంధం ఏర్పడింది. తిరుపతి గల్ఫ్ నుంచి వచ్చిన తర్వాత తన వివాహేతర సంబంధానికి తన భర్తను అడ్డు తొలగించుకోవాలని మణెమ్మ పథకం రచించింది. ప్రియుడు లింబయ్యతోపాటు ఇసన్నపల్లికి చెందిన లింబయ్య స్నేహితులు షేక్ హయ్యత్ అలియాస్ బాషా, దర్ని లింబయ్య నలుగురు కలిసి తిరుపతిని 2024 ఫిబ్రవరి 19 మద్యం తాగుదామని నిజామాబాద్ జిల్లా డొంకల్‌కు తీసుకెళ్లి హత్యచేశారు. అక్కడ మృతదేహాన్ని కాల్చివేశారు. మరుసటి రోజు వెళ్లి గొయ్యి తీసి ఎముకలను పూడ్చిపెట్టారు. తన సోదరుడు కనిపించడంలేదంటూ అతడి అన్న గొల్ల మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు మిస్సింగ్‌కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పథకం ప్రకారం తిరుపతిని హత్య చేసినట్లు తేలింది. నిందితులైన కందూరి లింబయ్య అలియాస్ లింబాద్రి, షేక్ హయ్యత్ అలియాస్ బాషా, దర్ని లింబయ్య, గొల్ల మణెవ్వను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు తెలిపిన ప్రకారం హత్య చేసిన ప్రదేశానికి వెళ్లగా తహసీల్దార్ సమక్షంలో గురువారం మృతుడికి అవశేషాలను బయటికి తీయించి పంచానామా చేశారు. నిందితుల నుంచి కారు, రెండు మోటర్ సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, రూ. పదివేల నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన కామారెడ్డి రూరల్ సీఐ రామన్, క్రైం టీం సిబ్బందిని ఎస్పీ రాజేశ్‌చంద్ర అభినందించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to Pathi Sai Bhavan S/o Pathi Sathish Kumar, Age 28 Yrs, Occ:Business, R/o H.No.4-13, Pitlam Village, Pitlam Mandal, Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(04) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Teen Shed Roofed House bearing No.3-94/4/E/11 (Assessment No. 4500) constructed in Sy No. 885/AA/1/1/22 admeasuring Eastern side 69'-0" fts, Western side 64'-0" fts, Northern side 11'-9" fts, Southern side 18'-6" fts total 109.88 Sq.Yds, equal to 91.88 Sq.Mtrs, out of which Teen Shed Roofed Plinth area 155.25 Sq.Fts situated in Pitlam Village and Mandal, Kamareddy within the limits of Gram Panchaayt Pitlam, Mandal parishad Pitlam, under the jurisdiction of Regn.Sub Dist Banswada and Dist.Regn.Nizamabad
Bounded as below. East: Open Place of Vendor, **West:** Open Place of Bejugam Adithya **North:** National High way No.161, **South:** 100'-0" wide Pitlam to Nanded Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

పహల్గాం దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ, దిష్టిబొమ్మ దహనం

ఎల్లారెడ్డి రూరల్/నస్రుల్లాబాద్/బాన్సువాడ, ఏప్రిల్ 24 : కశ్మీర్‌లోని పహల్గాంలో ఈ నెల 22న జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఎల్లారెడ్డిలో మైనారిటీలు నిరసన తెలిపారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో గురువారం రాత్రి క్యాండిళ్లు వెలిగించి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం గాంధీచౌక్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

నస్రుల్లాబాద్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో హిందూ సంఘాలు స్థానిక రామాలయం నుంచి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ నాయకులు ఎండీ ఖలీల్, రవీందర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, మృతి చెందిన వారికి నివాళులర్పించారు.

ఎల్లారెడ్డి గాంధీచౌక్‌లో పహల్గాం దాడికి నిరసనగా మానవహారం చేసిన మైనారిటీలు

బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించిన సీఐటీయూ నాయకులు, యువకులు

కవిత్వం సామాజిక బాధ్యత



మాట్లాడుతున్న తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్

కామారెడ్డి, ఏప్రిల్ 24 : కవిత్వం సామాజిక బాధ్యత అని, కవులు ఎంతో బాధ్యతతో రచనలు చేయాలని, జనం బాధలకు తమ అక్షరా ల్లో పరిష్కార మార్గం చూపాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరంలో గురువారం నిర్వహించిన కవి సమ్మేళనం లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో అసమానతలు రుగ్మతలు పెరిగిపోతున్నాయని, వీటికి కళలు అక్షరాలు, తమ రచనల ద్వారా పరిష్కారం చూపాలన్నారు. తెరవే జిల్లా ఉపాధ్యక్షుడు గంగాప్రసాద్, కాసర్ల రామచంద్రం, వైద్య శేషారావు, నాగభూషణం, కాశీ నర్సయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.